నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 24 : కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకరావాలని జోనల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మూసాపేటలోని జోనల్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కొనసాగుతుందన్నారు. జడ్సీ అపూర్వ్‌చౌహాన్‌తో పాటు జోనల్ అధికారులు ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల కార్యాలయంలో ప్రజావాణి కొనసాగుతుందని డీసీలు కృష్ణయ్య, వంశీకృష్ణ విలేకరులకు తెలిపారు.

మెడికవర్ దవాఖానలో ఫ్యామిలీ కార్డు ప్రారంభం

హైటెక్‌సిటీలోని మెడికవర్ హాస్పిటల్స్ నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డును ఆదివారం కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ, హాస్పిటల్ డైరెక్టర్లు, సినీనటుడు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

– కొండాపూర్, నవంబర్ 24

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

మల్కాజిగిరి, నవంబర్ 24: ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మచ్చ బొల్లారం సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమకారులకు ఒక్కొక్కరికీ 250 గజాల స్థలాన్ని కేటాయించాలని అన్నారు.

సందడిగా.. కార్తిక వనభోజనాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు, వివిధ కుల సంఘాల నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 24 : కూకట్‌పల్లిలో పద్మానాయక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తికమాస వనభోజన వేడుకలు సందడిగా సాగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, రోజాదేవీరంగారావు దంపతులు, వెలమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ మొదటిరోడ్డు హౌసింగ్‌బోర్డ్ ఫంక్షన్ హాల్‌లో శెట్టిబలిజ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజన వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు బొక్కా బాలయోగి, రమేశ్, మృత్యుంజయరావు, కొండల్‌రావు, మోహన్‌రావు, వెంకటరమణమూర్తి, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలో కార్తిక వనభోజనాలు సందడిగా సాగాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, రవికుమార్‌యాదవ్, మాజీ న్యాయమూర్తి రాజయ్య, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్రు కుమారస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటరమణ యాదవ్, వెంకటయ్య పాల్గొన్నారు.

కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

కూకట్‌పల్లి కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తికమాస వనభోజనాలు సందడిగా సాగాయి. కేపీహెచ్‌బీ కాలనీ భువనవిజయం గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, ఆల్ ఇండియా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రావు, బీఆర్ఎస్ నాయకుడు అడుసుమల్లి వెంకటేశ్వర్‌రావు, రాఘవరావు, వెంకటేశ్వర్ రావు, తోట అనిరుద్, భరత్‌కుమార్, నాగేశ్వర్‌రావు, ఎల్.రాజాతోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

కేపీహెచ్‌బీ కాలనీ వాసవికన్యకా పరమేశ్వరి దేవాలయం, కూకట్‌పల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక వనభోజనాలు ఉత్సాహంగా సాగాయి. ఆటపాటలతో సందడి చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బండారు సుబ్బారావు, కుమారస్వామి, చంద్రశేఖర్‌గుప్తా, పుల్లయ్య గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో..

మియాపూర్ : కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో ఆదివారం కార్తిక వన భోజనాలు నిర్వహించారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, టెక్నికల్ చైర్మన్ సతీశ్‌కుమార్, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

వీర శైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో

వీర శైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి పాత శివాలయంలో, శేశాద్రినగర్ కమ్యూనిటీ హాల్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్రతాలు, వన భోజనాలలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఉసరి చెట్టు వద్ద ప్రత్యేక పూజాదికాలు చేశారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బాలానగర్ : బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తిక వన భోజనాలు కార్యక్రమం నిర్వహించారు. గౌతమ్ నగర్ పాత విమానాశ్రయంరోడ్డులోని తెలంగాణ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రెడ్డి సంక్షేమ సంఘం తెలంగాణ జేఏసీ అధ్యక్షుడు అప్పల రామిరెడ్డి, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, బాలానగర్ సంఘం అధ్యక్షుడు కె. ఉపేందర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హెచ్ఎంటీ కాలనీలో...

జీడిమెట్ల : చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలో ఆదివారం పలు కుల సంఘాలు కార్తిక వనభోజనాలు నిర్వహించాయి. యాదవ ఆత్మీయ సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, ఆలయ మాజీ చైర్మన్ వేణుయాదవ్, కుత్బుల్లాపూర్ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అదేవిధంగా శెట్టి బలిజ సంక్షేమ సంఘం, శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘం, తెలంగాణ బట్టాజుల సంఘం, కాపు సేవా సమితి, కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం, భాగ్యనగర్ కొప్పుల వెలమ సంఘం వారు వేర్వేరుగా కార్తిక వనభోజనాలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్, కుల సంఘాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు. ఆటపాటలతో సందడి చేశారు.

కూకట్‌పల్లిలో పద్మనాయక-వెలమ సంఘం వనభోజన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు, వెలమ నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ : కార్తిక దీపాలను వెలిగించి వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ : వనభోజన వేడుకల్లో పాల్గొన్న కూకట్‌పల్లి కాపు సంఘం నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ : వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న శెట్టిబలిజ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ : కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ సంఘం నాయకులు

బాలానగర్ : రెడ్డి సంక్షేమ సంఘం తెలంగాణ జేఏసీ అధ్యక్షుడు రామిరెడ్డిని అభినందిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 24 : అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌కు చెందిన సీహెచ్ నాగేశ్వర్‌రావుకు రూ. 1.50 లక్షలు, అల్లాపూర్ డివిజన్‌కు చెందిన సాయిరామ్‌కి రూ. 75 వేలు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. ఆ చెక్కులను ఆదివారం కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారు లకు అందజేసి మాట్లాడారు. ప్రైవేటు దవా ఖానల్లో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నేవీ బ్యాండ్ షో

నేవీ డే వేడుకలను పురస్కరించుకుని ఆదివారం కొండాపూర్‌లోని శరత్‌సిటీ క్యాపిటల్ మాల్‌లో నేవీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నేవీ బ్యాండ్ షో సందర్శకులను ఆకట్టుకుంది. దేశభక్తి గీతాలకు అనుగుణంగా నేవీ సిబ్బంది చేసిన వాయిద్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నేవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. – కొండాపూర్, నవంబర్ 24

బౌరంపేట్‌లో పెద్దల జాతర

దుండిగల్, నవంబర్ 24 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లోని ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పెద్దల జాతర-2024 నిర్వహించారు. నగరంలోని 20 ఆశ్రమాల్లో ఉంటున్న సుమారు 301 మంది వృద్ధులు ఈ జాతరలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటలు, డ్రాయింగ్, కుండ పెయింటింగ్, మోడలింగ్ వంటి పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొని ఆహూతులను ఆకట్టుకున్నారు. డాన్స్, ఫ్యాషన్ షోలు, నాటకాల్లోనూ పాల్గొని రక్తి కట్టించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహకులైన వి, ది వలంటీర్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆశ్రమాల్లో ఉం టున్న వృద్ధుల జీవితాల్లో నూతనోత్తేజం పెంపొందించడానికే ఈ కార్యక్రమం నిర్వ హించినట్లు తెలిపారు. ఇది వరకు చెన్నై, బెంగుళూరులో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

ప్రారంభమైన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ

మియాపూర్, నవంబర్ 24 : చందానగర్ సర్కిల్ పరిధిలో కుల గణన సమగ్ర సర్వే కొనసాగుతున్నది. సర్వేలో భాగంగా ఇండ్ల వద్ద సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. డీసీ మోహన్‌రెడ్డి నేతృత్వంలో సర్కిల్ కార్యాలయ ఆవరణ లోని కల్యాణ మండపంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించారు. శనివారం రాత్రి ఆన్‌లైన్ నమోదు టెస్టింగ్ విజయవంతం కావడంతో ఆదివారం ఈ ప్రక్రియను అధికారులు కొనసాగించారు. 10 లాగిన్స్ ఇచ్చిన అధికారులు తొలుత మాదాపూర్ వార్డుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సర్వేతోపాటు ఆన్‌లైన్‌ను కొనసాగిస్తున్నట్లు, ఇందుకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు డీసీ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండపంలో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును డీసీ పరిశీలించారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రోగులకు మందులు అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, నవంబర్ 24 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం న్యూ రిలయన్స్ కేర్ ఫార్మసీ అండ్ క్లినిక్ టీ ఎక్స్ హాస్పటల్, ఐకానిక్ ఐ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరుపేదలకు వైద్యం అందించాలనే సదుద్దేశంతో దవాఖానల నిర్వాహకులు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో మహమ్మద్ వాజిద్, మహమ్మద్ ఇక్బాల్, డాక్టర్ యాసిన్, షాబెజ్ ఫైయిమ్, బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి

జీడిమెట్ల, నవంబర్ 24 : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవనంలో కేకే రెడ్డి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. డాక్టర్లు కిశోర్‌కుమార్‌రెడ్డి, ధనలక్ష్మి, మనూష పాల్గొని సుమారు 200 మందికి ఈసీజీ, టూడీ ఎకో, రక్త పరీక్షలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జి.సురేశ్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజెబుల్డ్ అధ్యక్షుడు అంజయ్యగౌడ్, నరేందర్‌రెడ్డి, యాదయ్య, శేఖర్‌గౌడ్, దేవి, శిరీష, ప్రవళ్లిక, కాలనీవాసులు తదతరులున్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

అల్లాపూర్ : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం సూచించారు. ఆదివారం సఫ్దార్‌నగర్ సంధు హస్పటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ సబీహాబేగం

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 24 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతు బజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. (కేజీ-రూపాయల్లో..) టమాట 33, వంకాయ 35, బెండకాయ 45, పచ్చిమిర్చి 30, బజ్జిమిర్చి 40, కాకరకాయ 23, బీరకాయ 38, క్యాబేజి 25, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 60, కాలీఫ్లవర్ 23, దొండ 37, చిక్కుడు 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 45, క్యాప్సికం 60, ఆలుగడ్డ 37, కీరదోస 17, దోసకాయ 28, సొరకాయ 20, పొట్లకాయ (1) 22, కందగడ్డ 55, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 45, చింతకాయ 35, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 40,నిమ్మకాయలు (12) 50 నుంచి 60, మునగకాయ (1) 14 నుంచి 16, పచ్చిబఠాని 65, బొప్పాయి 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 160, వెల్లుల్లి 400, చింతపండు 140, కరివేపాకు 70 రూపాయలుగా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

బాలానగర్, నవంబర్ 24 : లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.00 గంటల నుంచి 1.00 వరకు వండర్ ప్లాస్టిక్స్ ఫీడర్ పరిధిల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శివాలయం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ పరిధిలో..

కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ రోజరీస్కూల్, గౌతమ్ మాడల్ స్కూల్, హుడా పార్కు పరిసర ప్రాంతాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ విజయప్రకాశ్ తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 3 గంటల వరకు కాలనీ 5వ ఫేజ్ డీమార్ట్, ఎస్ఎస్ఎల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

ప్రొస్టేట్, వృషణ క్యాన్సర్లతో అప్రమత్తంగా ఉండాలి

ఎంఓ వాక్ 2024 కార్యక్రమంలో భాగంగా ప్రొస్టేట్, వృషణ సమస్యలపై అవగాహన కల్పిస్తున్న ఏఐఎన్‌యూ వైద్య బృందం

మాదాపూర్, నవంబర్ 24: ప్రొస్టేట్, వృషణ క్యాన్సర్లు పెద్ద వయసు వారికి వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని ఏఐఎన్‌యూ చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఏషియన్ దవాఖాన ఎండీ డాక్టర్ మల్లికార్జున్ అన్నారు. మాదాపూర్‌లోని ఏఐఎన్‌యూ(ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ) దవాఖానాలో ఆదివారం పురుషుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదివారం ఎంఓ వాక్ 2024 పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాక్‌ను ఏఐఎన్‌యూ సీఈఓ సందీప్ గూడూరు, వైద్య నిపుణులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ.. పురుషులు సకాలంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. 15 నుంచి 35 సంవత్సరాల వయసు పురుషులకు ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. తరచూ మూత్ర విసర్జన, మూత్రంలో రక్తం పడటం, వృషణ పరిమాణంలో మార్పులాంటి సంకేతాలు కనిపిస్తుంటాయని, ఈ లక్షణాలను గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. మానసిక ఒత్తిడితో శారీరక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సలు, మినిమల్లీ ఇన్వేజివ్ విధానాల్లో ప్రొస్టేట్ ఆరోగ్యాన్ని కాపాడటం సులభతరం చేస్తుందన్నారు. వాక్‌లో 400 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు.

పెరుగుతున్న రివిజన్ హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు

హెచ్ఐసీసీలో హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షిస్తున్న వైద్యులు

మాదాపూర్, నవంబర్ 24: హిప్ జాయింట్ త్రిమితీయ సంక్లిష్టత కారణంగా రివిజన్ హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు పెరుగుతున్నాయని సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రోగ్రామ్ కోర్సు డైరెక్టర్, డాక్టర్ ఉదయ్ కృష్ణ అన్నారు. యశోద హస్పిటల్స్ సోమాజీగూడ సహకారంతో ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్, టీసీఓఎస్(ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ) ఆధ్వర్యంలో సీఎంఈ ఆన్ రివిజన్ హిప్ రీప్లేస్‌మెంట్ సదస్సు నిర్వహించారు. సదస్సులో భాగంగా సోమాజిగూడ యశోద హస్పిటల్‌లో నిర్వహించిన హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ శస్త్ర చికిత్సను ఆదివారం మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుంటి మార్పిడి శస్త్ర చికిత్సలు అధికమవుతున్నాయన్నారు. కోవిడ్-19 అనంతరం అధిక మొత్తంలో స్టెరాయిడ్స్ వాడే వారి సంఖ్య పెరగడంతో విఫలమైన హిప్ ఫిక్సేషన్లు నిస్సారమైన ఎముక సత్తువ ఉన్న వృద్ధరోగుల్లో సవాళ్లను సైతం పరిష్కరించిందన్నారు. కార్యక్రమంలో యశోద హస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటితోపాటు 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

కొడుకుల నుంచి రక్షణ కల్పించండి

ఆస్తి కోసం చంపాలని చూస్తున్నారు..

హెచ్ఆర్‌సీఐకి ఫిర్యాదు చేసిన బాధితుడు

దారా మౌనికకు వినతిపత్రం ఇస్తున్న వృద్ధుడు కొత్తపేట శంకరయ్య

దుండిగల్, నవంబర్ 24: ప్రస్తుత కాలంలో మానవత్వం మంటకలిసిపోతున్నది. తనవారు అనుకునేవారే కాటికి పంపేందుకు వెనకాడటంలేదు. ఆస్తి కోసం కన్నబిడ్డలు ఎంతకైనా తెగిస్తున్నారు. కని, పెంచి, పోషించి ప్రయోజకులను చేస్తే, మలి వయస్సులో తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాల్సిన కొడుకులే కాలయములై దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్‌లో చోటు చేసుకున్నది. హెచ్ఆర్‌సీఐ,మేడ్చల్ జిల్లా ఉమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ దారా మౌనిక తెలిపిన వివరాల ప్రకారం...దుండిగల్ గ్రామానికి చెందిన కొత్తపేట శంకరయ్య(94) ఆదివారం తనకు, తన భార్యకు కన్న కొడుకుల నుండి రక్షణ కల్పించాలంటూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా(హెచ్ఆర్‌సీఐ) ప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్నారు. దీంతో సంస్థ మేడ్చల్ జిల్లా ఉమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ దారా మౌనికకు విషయం తెలుపగా ఆదివారం ఆమె స్వయంగా శంకరయ్య ఇంటికి వెళ్లగా అతను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ.. ఆస్తుల కోసం తన కొడుకులు కె.మల్లేశ్, నాగేశ్‌లు తమను శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారని, ఇప్పటికే తమపైన మూడుసార్లు హత్యాయత్నం చేశారని తెలిపారు. తనకు, తన భార్యకు కనీస అవసరాలు నిమిత్తం చూడకుండా అన్యాయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విలపించారు. కనీస అవసరాలైన తిండి, బట్ట మొదలగు వసతులు కల్పిస్తూ తగు న్యాయం చేయాలని కోరారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

బాలానగర్, నవంబర్ 24 : కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఓల్డ్‌బోయిన్‌పల్లి దాసాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు దంపతులు వ్రతాల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకున్నారు.

శ్రీ శివ మార్కండేయ స్వామి దేవాలయంలో..

దుండిగల్ : గాజులరామారం డివిజన్ పరిధి శ్రీరాంనగర్‌లోని శ్రీ శివ మార్కండేయ స్వామి ఆలయంలో ఆదివారం కార్తిక మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 5.30 గంటలకు స్వామివారికి రుద్రాభిషేకం, 7 గంటలకు ఆకాశ దీపం, కార్తికమాస నిత్య కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. 9 గంటలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కీసరగుట్టలో భక్తుల సందడి

కీసర, నవంబర్ 24: కార్తీకమాసోత్సవంలో భాగంగా కీసరగుట్ట శ్రీ భవానీరామలింగేశ్వరస్వామి ఆలయం, చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆదివారం భక్తులతో సందడిగా మారింది. శివభక్తులు భారీ ఎత్తున కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే స్వామి వారికి గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. కీసరగుట్టకు విచ్చేసిన శివభక్తులు రాజగోపురం ముందున్న శివలింగాలకు ప్రత్యేక దర్శనం చేసుకొని కార్తీకదీపాలను వెలిగించారు. స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలో వేచి ఉన్నారు. చీర్యాల్‌లో స్వామివారిని స్వర్ణ పు